నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శుక్రవారం 10 నవంబర్ 2023 | WANAPARTHY | పేజీలు : 12
FRIDAY, NOVEMBER 10, 2023 | | PAGES

వివరాలు 8లో..





కొడంగల్‌లో ర్యాలీకి భారీగా హాజరైన నాయకులు, మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- రెండేండ్లల్లో 'పాలమూరు'తో కొడంగల్‌కు సాగు నీరందిస్తాం..
- 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్
- మద్దూరును మున్సిపాలిటీగా మారుస్తాం..

# లీడర్లను కొనొచ్చు.. ప్రజలను కొనలేవు

- కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్లను అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి
- ప్రజలను కొనలేవని నిరూపించిన సర్పంచ్
- పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రమోషన్ గ్యారెంటీ
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్
- కొడంగల్‌లో ఎమ్మెల్యే నామినేషన్‌కు హాజరు

రేవంత్‌రెడ్డి.. లీడర్‌లను కొనవచ్చేమో గానీ తెలంగాణ బిడ్డలను కొనే దమ్ము నీకు లేదని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హెచ్చరించారు. కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా గురువారం నియోజకవర్గ కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఓటుకు నోటుతో అడ్డంగా దొరికిపోయి కొడంగల్ పరువు తీశాడని రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. 20 ఏండ్ల కిందట సున్నాలు వేసి బతికే వ్యక్తి.. బ్లాక్‌మెయిల్, బ్రోకర్, సెటిల్‌మెంట్ దందాలతో కోట్లు సంపాదించి టీపీసీసీ పదవిని కొనుక్కొని, నేడు కాంగ్రెస్ టికెట్లను అమ్ముకుంటున్నాడన్నారు. గిరిజనులు, ప్రజలు అమ్ముడుపోయే వారు కారని బొంరాస్‌పేట్ సర్పంచ్ నర్సింగ్‌నాయక్ నిరూపించినట్లు తెలిపారు. రెండేండ్లలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కొడంగల్‌లకు సాగునీరందిస్తామన్నారు. తాము ఏనాడూ కులం, మతం పేరిట పంచాయితీలు చేపట్టలేదని, అన్ని వర్గాల వారికి సమన్యాయాన్ని అందిస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటేసి నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే తప్పనిసరిగా ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. మద్దూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి, నియోజకవర్గంలో ఒక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామన్నారు.

- కొడంగల్, నవంబర్ 9

ఉమ్మడి జిల్లాలో 90 నామినేషన్లు | 3

నామినేషన్ వేసిన తర్వాత వనపర్తి రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



# ధూం..ధాంగా..

- అట్టహాసంగా ఎన్నికల నామినేషన్ల జాతర
- దాఖలు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు
- పాలమూరు, వనపర్తిలో బీఆర్ఎస్ భారీ ర్యాలీలు
- డీజే మోతల హోరు.. డప్పుల మధ్య డ్యాన్స్‌ల జోరు
- గులాబీమయంగా మారిన నియోజకవర్గ కేంద్రాలు
- ఊరూవాడ నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు
- నామినేషన్ వేసేందుకు ఎడ్లబండిపై వచ్చిన మంత్రి నిరంజన్‌రెడ్డి

లోపలి పేజీల్లో..

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం ఊపందుకున్నది. ఆరు రోజులుగా మందకొడిగా దాఖలు కాగా.. గురువారం మంచి ముహూర్తం ఉండడంతో నామినేషన్లు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు అట్టహాసంగా దాఖలు చేశారు. ఊరూవాడ నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో ఆయా నియోజకవర్గ కేంద్రాలు గులాబీమయమయ్యాయి. డీజేలు, డప్పుల మోతలు హోరెత్తాయి. డ్యాన్స్‌లతో యువత హంగామా చేశారు. మహిళలు బొడ్డెమ్మలతో అలరించారు. కేసీఆర్ జిందాబాద్.. బీఆర్ఎస్‌కు జై అన్న నినాదాలు మార్మోగాయి. దారిపొడవునా వేలాదిమందితో భారీ ర్యాలీలు నిర్వహించారు. దీంతో ఎక్కడ చూసినా జనప్రవాహమే దర్శనమిచ్చింది. ధూంధాంగా నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయగా.. గులాబీ శ్రేణుల్లో పండుగ జోష్ కనిపించింది. సెంటిమెంట్‌ను పాటిస్తూ ఆలయాలు, మసీదులు, చర్చిల్లో అభ్యర్థులు ప్రార్థనలు చేశారు. వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి ఎండ్లబండిపై వచ్చి నామినేషన్ వేశారు. దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మక్తల్‌లో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామపత్రాల సమర్పణకు చివరి రోజు కావడంతో భారీగా దాఖలయ్యే అవకాశం ఉన్నది.

- మహబూబ్‌నగర్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి) /వనపర్తి, (నమస్తే తెలంగాణ) నవంబర్ 9



వనపర్తిలో నామినేషన్ వేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్



దేవరకద్రలో నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి. చిత్రంలో పాలమూరు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి




మక్తల్‌లో భార్య సుచరితారెడ్డితో కలిసి నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

- ఎన్నికల పారదర్శకతకు నేరుగా సంప్రదించొచ్చు
- ఎన్నికల పరిశీలకులు, ఐఏఎస్ రాజీవ్ మల్హోత్రా

3